# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శనివారం 16 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 16, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 8 PAGES









ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలుపుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్‌బాబు

## ప్రభుత్వ విప్‌గా బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, డిసెంబర్ 15 : రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నియమితులయ్యారు. గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్ ఆయనను ప్రభుత్వ విప్‌గా నియమించగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కురుమ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిలయ్య ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వచ్చిన మిగతా 2లో...

# చెరువుల్లో చెంగు చెంగున

### నీటి వనరుల్లో పెరుగుతున్న మత్స్య సంపద

## వంద శాతం సబ్సిడీతో చేప పిల్లలు పంపిణీ



- 711 చెరువుల్లో 2.82కోట్ల ఫిష్ సీడ్ వదిలిన అధికారులు
- పావు కిలో నుంచి అర కిలో వరకు పెరిగిన చేపలు
- ఏటా పెరుగుతున్న మత్స్య సంపద
- మత్స్యకారులకు ఆర్థిక ఆలంబన



గత ప్రభుత్వ చర్యలతో మత్స్యకారుల పంట పండుతున్నది. బెస్తలు, ముదిరాజ్‌ల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయి. చెరువులన్నీ చేపలతో కళకళలాడుతున్నాయి. ఎక్కడ చూసినా జల వనరుల్లో చేప పిల్లలు చెంగుచెంగుమంటూ దుంకుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తయింది. ఈ ఏడాది జిల్లాలో 790 చెరువులను ఎంపిక చేయగా.. 711 చెరువుల్లో 3కోట్ల రూపాయల విలువ చేసే 2.82కోట్ల చేప పిల్లలను వదిలారు. అవి ఇప్పటికే అర కిలో వరకు పెరిగాయి. ఉచిత చేప పిల్లల పంపిణీతో ఏటా మత్స్య ఉత్పత్తి పెరుగుతుండగా.. జిల్లాలో సుమారు 9వేల మంది మత్స్యకారులకు ఉపాధి దొరికింది.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)

మధ్య పేజీల్లో..

## అవగాహనతోనే అధిక దిగుబడి

సమయానుకూలంగా ఎరువులను వేయాలి

- అవసరమైన మేరకే పురుగుల మందుల పిచికారీ
- అతిగా వినియోగిస్తే లాభం కంటే నష్టమే ఎక్కువ

మధ్య పేజీల్లో..



## పార్కులా.. డంపింగ్ యార్డులా!

### సూర్యాపేటలో పచ్చదనం అలుముకున్న డంప్ యార్డులు

విభిన్నంగా కనిపిస్తున్న జమునానగర్, బాలెంల డంపింగ్ యార్డులు

- మధ్య పేజీల్లో..

ఏపుగా పెరిగిన చెట్లు.. నేలపై పరుచుకున్న పచ్చని గడ్డి.. వెరసి పార్కులను తలపిస్తూ ఆహ్లాదాన్ని పంచుతున్నాయి సూర్యాపేట పట్టణంలోని డంపింగ్ యార్డులు. హరితహారంలో నాటిన మొక్కలు వృక్షాలుగా మారి చిట్టడవిని తలపిస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమునానగర్, బాలెంల డంపింగ్ యార్డుల్లో పెద్ద సంఖ్యలో నాటిన మొక్కలు నేడు ఆకుపచ్చ వనాలుగా దర్శనమిస్తున్నాయి.

– సూర్యాపేట, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)



జమునానగర్ డంపింగ్ యార్డులో వృక్ష సంపద

## యాదగిరిగుట్టలో 17 నుంచి ధనుర్మాసోత్సవాలు

- జనవరి 14న గోదాదేవి కల్యాణం
- రోజూ ఉదయం తిరుప్పావై పూజలు
- 30 రోజులపాటు పాశురాల పఠనం



8లో..



- గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు అవగాహన
- బాలికలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కృషి
- ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్‌లైన్
- సమీక్షలో కలెక్టర్ హన్మంతు కె.జెండగే

## 100 పాఠశాలల్లో బాలికా శిశు సాధికారత క్లబ్‌లు

### ప్రధానోపాధ్యాయుడు చైర్మన్‌గా కమిటీలు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయాలు, మోడల్ స్కూళ్లలో బాలికా శిశు సాధికారత క్లబ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ హన్మంతు కె.జెండగే ఆదేశించారు. ఇందులో ప్రధానోపాధ్యాయుడు చైర్మన్‌గా ఉంటారని, ఒక ఉపాధ్యాయురాలు గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్‌గా, 10 నుంచి 12 మంది బాలికలు సభ్యులుగా, ఒక మహిళా కానిస్టేబుల్ లేదా షీటీమ్ మెంబర్ ఉంటారని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మిగతా 3లో..